# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 275 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 1 జూన్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## ఎండల తీవ్రత ...
# జాగ్రత్తలే శ్రీరామరక్ష

### 'మన్ కీ బాత్' లో ప్రధాని మోదీ

**దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలతో నేరుగా మమేకమయ్యే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మక రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 134వ ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా సామాజిక అంశాలు, దేశ ప్రగతి, పౌరుల స్ఫూర్తిదాయక గాథలను ప్రధాని దేశానికి పరిచయం చేస్తున్నారు. తాజా ఎపిసోడ్‌లో క్రీడారంగంలో యువత సాధిస్తున్న విజయాలను కొనియాడుతూనే, పెరుగుతున్న ఎండల పట్ల ప్రజలను అప్రమత్తం చేశారు.**



న్యూఢిల్లీ, మే 31 (నమస్తే ఉదయం)

మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా గత ఎపిసోడ్ విశేషాలను కూడా ప్రధాని గుర్తుచేశారు. ఏప్రిల్ 27న జరిగిన 133వ ఎపిసోడ్‌లో నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ముఖ్యంగా, 'ఆర్కైవ్స్ వాల్ పోర్టల్' ద్వారా దాదాపు 20 కోట్ల చరిత్రక పత్రాలను డిజిటల్ రూపంలో సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం భారత చరిత్రను భద్రపరచడంలో ఒక గొప్ప అడుగు అని మోదీ అభివర్ణించారు.

**క్రీడా రంగంలో సరికొత్త చరిత్ర**

భారతీయ అథ్లెట్ల అద్భుత ప్రదర్శనలపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల రాంచీలో జరిగిన నేషనల్ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల్లో మన క్రీడాకారులు సృష్టించిన రికార్డులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గురిందర్‌వీర్ సింగ్, విశాల్ టికె, తేజస్విన్ శంకర్, దేవ్ మీనా, కుల్దీప్ కుమార్ వంటి క్రీడాకారులు సాధించిన మైలురాళ్లు దేశానికి గర్వకారణమని కొనియాడారు. ముఖ్యంగా 100 మీటర్ల స్ప్రింట్‌లో రెండు రోజుల్లోనే మూడుసార్లు జాతీయ రికార్డులు బద్దలవ్వడం, భారతీయ అథ్లెటిక్స్ ఎదుగుదలకు నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు.

ప్రస్తుత వేసవి కాలంలో పెరుగుతున్న ఎండలు, వడగాల్పుల పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజలు ఆరోగ్యం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. వడగాల్పుల బారిన పడకుండా ఉండటానికి తగినంత నీరు తాగుతూ, ఎండలో అనవసర ప్రయాణాలను నివారించాలని కోరారు. ఉష్ణోగ్రతలు ...మిగతా 2లో

---



## నా పుట్టుక.. చావు
# బీఆర్ఎస్‌లోనే

### రేవంత్ రెడ్డి సవాల్‌కు హరీష్ రావు ఎమోషనల్ కౌంటర్

సిద్దిపేట, మే 31 (నమస్తే ఉదయం)

హరీష్ రావు తప్పకుండా పార్టీ మారుతారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ మీద ఒట్టేసి.. తాను బీజేపీలో చేరబోను అంటూ హరీష్ రావు చెప్పగలరా అంటూ రేవంత్ రెడ్డి సవాల్ చేసిన నేపథ్యంలో తాజాగా హరీష్ రావు రియాక్ట్ అయ్యారు. తన పుట్టుక బీఆర్ఎస్.. నా జీవితమంతా బీఆర్ఎస్ అని ఎన్నో సార్లు చెప్పానని.. మళ్లీ అదే చెప్తున్నానని తేల్చి చెప్పారు. అసలు రేవంత్ రెడ్డి మాటలకు విలువ ఎక్కడుందని ప్రశ్నించారు. తాజాగా సిద్దిపేటలో మీడియాతో మాట్లాడిన హరీష్ రావు.. నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డికి తన గురించి ...మిగతా 2లో

---

# ఎస్ఐఆర్‌పై యాక్షన్ ప్లాన్... ఖర్గేతో కీలక చర్చలు!



హైదరాబాద్, మే 31 (నమస్తే ఉదయం)

హైదరాబాద్ మీదుగా కర్నాటక లోని గుల్బర్గాకు వెళ్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరిలు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపైన ఖర్గేకు నేతలు చర్చించారు. కాగా, నోవాటేల్ హోటల్ లో మల్లికార్జున ఖర్గేతో మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఖర్గేతో కలిసి ఆయన అల్పాహార విందులో పాల్గొన్నారు. ఇటీవల గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ పీఏసీ, బీఎల్ఏల సమావేశం వివరాలను ఖర్గేకి మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. కాగా ఎస్ఐఆర్ పై రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలపై ఖర్గేకి మహేష్ కుమార్ గౌడ్ తెలిలిపారు. ఖర్గేను కలిసిన వారిలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

---

## గండిపేటలో రూ.1500 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా
# బొల్లా బ్రహ్మనాయుడే అసలు సూత్రధారి



### ఈ కుంభకోణంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాత్రపై ఆధారాలు

**నకిలీ జీవోల తయారీకి రూ.4 కోట్లు చెల్లించినట్లు డీసీపీ శ్రీనివాస్ వెల్లడి**

**ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు**

హైదరాబాద్, మే 31 (నమస్తే ఉదయం)

హైదరాబాద్ శివారు గండిపేటలో వెలుగు చూసిన భారీ భూ కుంభకోణం కేసులో సంచలన విష యాలు బయటకు వస్తున్నాయి. సుమారు రూ. 1500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని నకిలీ పత్రాలతో కబ్జా చేసేందుకు జరిగిన ఈ కుట్రలో కీలక వ్యక్తి వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడేనని, అందుకు తమ వద్ద పక్కా ఆధారాలున్నాయని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను ఆయన వెల్లడించారు. డీసీపీ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ...మిగతా 2లో

---



## కేదార్‌నాథ్ యాత్రలో
# ముగ్గురు భక్తుల మృతి

### అందులో ఒకరు తెలంగాణ వాసి

### యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

న్యూఢిల్లీ, మే 31 (నమస్తే ఉదయం)

ఉత్తరాఖండ్‌లో సాగుతున్న కేదార్‌నాథ్ యాత్ర సందర్భంగా విషాదం చోటు చేసుకుంది. వాతావరణం సరిగ్గా లేకపోవడం, అనారోగ్యం కారణంగా ముగ్గురు భక్తులు మరణించారు. వారిలో ఒకరు తెలంగాణకు చెందిన భక్తుడు ఉన్నాడు. భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో యాత్ర సాగడం లేదు. దీంతో ఎక్కడికక్కడ యాత్రను తాత్కాలికంగా నిలిపివేసినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) వెల్లడించింది. మృతులు ముగ్గురు రుద్రప్రయాగ్ ప్రాంతంలోనే ప్రాణాలు కోల్పోయారు. బాధితుల్లో గోపాల్ మిశ్రా (76) యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా అనారోగ్యం కారణంగా మరణించారు. నవగంజి లక్ష్మన్‌జీ ఠాకూర్ (52) అనే వ్యక్తి యాత్రకు వెళ్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన బలగాని బలరాజ్ (49) కూడా అనారోగ్యం కారణంగా మరణించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ వాతావరణ సరిగ్గా లేకపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు వెళ్లే రూట్లను మూసివేసి, వారికోసం వసతులు ఏర్పాటు చేశారు. శనివారం నుంచి రుద్రప్రయాగ్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనివల్ల భక్తులు వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. అందుకే తాత్కాలికంగా యాత్రను నిలిపివేశారు. మళ్లీ వాతావరణం సాధారణ స్తితికి వచ్చిన తర్వాతే యాత్రను తిరిగి ప్రారంభిస్తారు.

---

# ఇందిరమ్మ ఇళ్లతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్, మే 31 (నమస్తే ఉదయం)

రాష్ట్రంలో ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు రెండో విడతకు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. కొత్తగూడలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొంటారని, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్ల మంజూరుతో రెండు విడతల్లో కలిపి ఒక్కో నియోజకవర్గానికి 5,500 నుంచి 6,500 ఇళ్లను మంజూరు చేసినట్లు అవుతుందన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 1,500 వరకు మంజూరు చేశామని తెలిపారు. తాము ఆశించిన స్థాయిలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం విజయవంతమైందని, గత ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారని, ఈ 13 నెలల్లో లక్ష ఇళ్లను పూర్తి చేసుకొని మరో ఒకటి రెండు నెలల్లో మరో రెండు లక్షల ఇళ్లు పూర్తికాబోతున్నాయని వెల్లడించారు. ఇది దేశానికే ఆదర్శవంతంగా, ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ఉచితంగా రూ.5 లక్షలతో భారీ గృహ నిర్మాణ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**గృహ నిర్మాణ కార్యక్రమం పేదల జీవితాలు మార్చుతోంది..**

రాష్ట్రంలో అమలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా పేద కుటుంబాల జీవితాలను మార్చేస్తున్న సామాజిక ఉద్యమంగా మారిందన్నారు. ఈ ఏడాది క్యూఆర్ పరిధిలో లక్ష ఇళ్లకు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు.. మొత్తం 3.50 లక్షల ఇళ్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా మొదటి విడతలో ఎదురైన మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని మరింత పటిష్టంగా రెండో విడత కార్యక్రమాన్ని అమలు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశంలోని చాలా రాష్టాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలను కొనసాగిస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం పేదవాడి ఇల్లు – ప్రభుత్వ బాధ్యత అనే లక్ష్యంతో సొంత నిధులతో ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం కేవలం రూ.72 వేలే, పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు మాత్రమే ...మిగతా 2లో

---



## కంటెయినర్ లారీని
# ఢీకొన్న ఆటో

### ఆరుగురు కూలీలు దుర్మరణం..!

బెంగళూరు, మే 31 (నమస్తే ఉదయం)

కర్ణాటక సరిహద్దులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బాగేపల్లి సమీపంలో వేగంగా వెళ్తున్న ఓ ఆటో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆటో లో ప్రయాణిస్తున్న ఆరుగురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో మరికొంతమందికి తీవ్ర ...మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్లతో
# దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

ఇస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి 2013 వరకు అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇళ్లు మంజూరై, ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి, 2023లో గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరై ఇప్పటికీ పూర్తి చేసుకోలేకపోయిన వారికి రెండవ విడతలో ఆ ఇంటి నిర్మాణం పూర్తి అవడానికి అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ పథకంలో రూ.20 వేల వరకు ఆర్థిక సహాయం పొందిన వారికి కూడా ఈ విడతలో ఇళ్ల మంజూరు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

## కంటెయినర్ లారీని
# ఢీకొన్న ఆటో

మొదటి పేజీ తరువాయి

గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పాట్‌కు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే స్థానికులు, పోలీసులు బాగేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు, గాయపడిన వారి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రమాదంతో బాగేపల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నా పుట్టుక.. చావు
# బీఆర్ఎస్‌లోనే

మొదటి పేజీ తరువాయి

మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిది అని నిలదీశారు. అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు చేస్తూ అడ్డదారిలో అధికారం అనుభవించడం తప్ప చేసింది ఏముందంటూ హరీష్ రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 4 పార్టీలు మారిన రేవంత్ రెడ్డికి.. తన గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. అసలు రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలకు విలువ ఉంటుందా అని మండిపడ్డారు. తాను జీవితాంతం బీఆర్ఎస్ పార్టీతో, కేసీఆర్‌తోనే ఉంటానని ఇప్పటికే 100 సార్లు చెప్పానని.. ఇక ఇదే విషయాన్ని మరో 100 సార్లు చెబుతానని హరీష్ రావు తేల్చి చెప్పారు. తన పుట్టుక బీఆర్ఎస్‌లోనే అని.. చావు కూడా బీఆర్ఎస్‌లోనే అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ పాట పాడుతున్నారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి.. రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదని విమర్శించారు. హరీష్ రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే క్లారిటీ లేదంటూ.. ఇటీవల రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఫ్యూచర్‌లో హరీష్ రావు.. ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. 2008లో హరీష్ రావు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కలిసింది నిజం కాదా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తనకు తెలుసని వ్యాఖ్యానించారు.




# ఉద్యోగులు బదిలీలు జాతర

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31(నమస్తే ఉదయం)

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న అధికారులు బదిలీలు అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీలకు చేపట్టారు. ఐదు సంవత్సరాలు దాటిన వారిని బదిలీలకు అవకాశం కల్పించగా ఈనెల 31 తేదీలోగా పూర్తిస్థాయిలో బదిలీల ప్రక్రియ చేయనున్నారు. ఇప్పటికే ఎంపీడీవో కార్యాలయంలో పని చేస్తున్న సూపరింటెంట్ పెద్ద నరసన్న ధరూర్ మండలానికి, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి గద్వాల, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి ఉండవెల్లి, టైపిస్టు రహెమాన్ వడ్డేపల్లి మండలానికి బదిలీపై వెళ్లగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈవోలు హరిక దేవరకద్ర, కిషోర్ కొల్లాపూర్, మేఘన చిన్నంబావి మండలానికి బదిలీలయ్యారు.




## అడ్డు అదుపు లేకుండా
# ఇసుక అక్రమ రవాణ
### నెల మాముళ్లు ఇస్తున్నామ్ మాకేం

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31(నమస్తే ఉదయం)

కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా నుంచి గద్వాల జిల్లా ధరూర్, కేటిదొడ్డి మండలాలోని పలు గ్రామాలకు అక్రమ ఇసుక రవాణ యథేచ్ఛగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండారాయచూర్ జిల్లా కృష్ణా నది నుంచి ఆయా మండలాలోని పలు గ్రామాలకు నిత్యం పగలు, రాత్రివేళలో అక్రమ ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ ల ద్వారా అక్రమ ఇసుక రవాణ జరుగుతున్న రెవెన్యూ, పోలీస్ , మైనింగ్ అధికారులు మాకేం పట్టన్నట్లు వ్యవహరిస్తుండటంతో ఇసుకమాఫీయా రెచ్చిపోతుంది. అక్రమ ఇసుక వ్యాపారులు అధికారులకు నెలమాముళ్లు ఇస్తున్నామని బహిరంగానే చెప్పుకుంటున్నారు. పోలీస్ సిబ్బంది ఎదుటనే కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. అక్రమ ఇసుక రవాణ అడ్డుకట్ట వేయాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు.

## ఎండల తీవ్రత ...
# జాగ్రత్తలే శ్రీరామరక్ష

మొదటి పేజీ తరువాయి

పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమను తాము కాపాడుకోవడానికి అవసరమైన భద్రతా చర్యలు పాటించాలని ఆయన కోరారు.

**చరిత్ర పుటల నుంచి నూతన ప్రయాణం**

మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా గత ఎపిసోడ్ విశేషాలను కూడా ప్రధాని గుర్తుచేశారు. ఏప్రిల్ 27న జరిగిన 133వ ఎపిసోడ్‌లో నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ముఖ్యంగా, 'ఆర్కైవ్స్ వాల్ పోర్టల్' ద్వారా దాదాపు 20 కోట్ల చరిత్రక పత్రాలను డిజిటల్ రూపంలో సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం భారత చరిత్రను భద్రపరచడంలో ఒక గొప్ప అడుగు అని మోదీ అభివర్ణించారు.
తెలంగాణలో రైతులకు 24 గంటల కరెంట్ రావడం లేదని.. కావాలంటే రాష్ట్రంలో ఏ ఊరికైనా వెళ్లి రైతులనే అడుగుదామన్నారు. రైతులకు ఎక్కడా కనీసం 13 గంటల కరెంటు కూడా రావడం లేదని అన్నారు. ఇవాళ బీజేపీ నేతృత్వంలోని గుజరాత్‌లో రైతులకు 7 గంటల కరెంటు మాత్రమే వస్తుంది.. అలాగే కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో రైతులకు 8 గంటల కరెంటు మాత్రమే వస్తుందన్నారు. రేపు తెలంగాణలో కూడా అలానే జరగబోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ కు సీఎం రేవంత్ రెడ్డి మంగళం పాడారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన రైతు డిస్కంతో రైతులకు 8 గంటలకు మించి విద్యుత్ అందదని అన్నారు. ఆర్పీడీసీఎల్ ఏర్పాటుతో రైతులకు 24 గంటల విద్యుత్ రాదన్నారు. రైతు డిస్కంపై సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారన్నారు. ఆర్పీడీసీఎల్ రైతుల పాలిటి ఉరిగా మారుతుందని హాట్ కామెంట్ చేశారు. సాగు, తాగు నీరు ప్రాజెక్టులకు డిస్కం ఏర్పాటుతో ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు.
అసలు ఆర్పీడీసీఎల్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్వహణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఏ జిల్లాకు నీరు రావాలన్నా 24 గంటల విద్యుత్ అవసరమన్నారు. ఆర్పీడీసీఎల్ వస్తే మంచి నీటి కటకట తప్పదన్నారు. ఇప్పుడున్నా రెండు డిస్కంలనే నడపలేకపోతున్నారు.. మూడో డిస్కం ఎందుకని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేస్తుందని విమర్శించారు.
ఈ సందర్భంగా ఎండల నుంచి ఉపశమనం కోసం వివిధ రాష్ట్రాల్లో స్థానికంగా లభించే సాంప్రదాయ పానీయాలను, అలాగే దేశంలోని ప్రముఖ మామిడి పండ్ల రకాలైన సువర్ణ రేఖ, బంగినపల్లి, నీలమ్,



తోతాపురి, హిమ్సాగర్ వంటి రకాల మామిడి రసాలను (మ్యాంగో జ్యూస్) ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇవి శరీరానికి చలువ చేయడమే కాకుండా ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు.

**కేరళ స్విమ్మింగ్ క్లబ్ పై ప్రశంసలు..**

కేరళలోని 'ఆలువా' ప్రాంతానికి చెందిన ఒక స్విమ్మింగ్ క్లబ్ అందిస్తున్న సేవలను ప్రధాని మోడీ ఈ సందర్భంగా అభినందించారు. ముఖ్యంగా దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు/ వ్యక్తులకు) సైతం ఎంతో ఓపికతో ఈత నేర్పిస్తున్న క్లబ్ నిర్వాహకుల కృషిని ఆయన కొనియాడారు. ఇలాంటి సేవా దృక్పథం సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. చివరగా.. భారతదేశ పురాణ కాలం నాటి అపూర్వ సంపద, సంస్కృతి గురించి మాట్లాడిన ప్రధాని.. చోళ రాజుల కాలం నాటి చారిత్రక విశిష్టతను గుర్తుచేశారు. ఆ కాలంలో తామర పత్రాలపై (తామర ఆకులపై) లిఖించిన అపూర్వ గ్రంథాలు, వాటి విశిష్టత, నాటి సాంకేతికతను వివరించారు. మన పూర్వీకుల జ్ఞాన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

## గండిపేటలో రూ.1500 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా
# బొల్లా బ్రహ్మనాయుడే అసలు సూత్రధారి

మొదటి పేజీ తరువాయి

ఈ కుంభకోణంలో బొల్లా బ్రహ్మనాయుడి పాత్ర అత్యంత కీలకంగా ఉంది. గండిపేటలోని వివాదాస్పద భూమిని క్రమబద్ధీకరించినట్లుగా నకిలీ ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) సృష్టించేందుకు, ప్రధాన నిందితుడైన రాధాకృష్ణకు బ్రహ్మనాయుడు రూ.4 కోట్లు చెల్లించినట్లు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. ఈ లావాదేవీలన్నీ నగదు రూపంలోనే జరిగాయని, ఈ సొమ్ము ఎక్కడికి వెళ్లిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కుట్రలో భాగంగా నిందితులు అత్యంత పకడ్బందీగా నకిలీ పత్రాలు సృష్టించారని, కలెక్టర్, సీసీఎల్ఏ కార్యాలయాల నుంచి అనుమతులు వచ్చినట్లు నకిలీ దస్త్రాలు, ఐఏఎస్ అధికారుల ఫోర్జరీ సంతకాలతో ఉత్తర్వులు తయారు చేశారని వివరించారు.


గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. వాట్సాప్ గ్రూపులలో నకిలీ జీవోలు సర్క్యులేట్ కావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌లతో పాటు ప్రధాన నిందితుడు రాధాకృష్ణ, అతని డ్రైవర్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు డీసీపీ వెల్లడించారు. ఇప్పటికే 9 కేసులలో నిందితుడిగా ఉన్న రాధాకృష్ణ నుంచి కందుకూరు, అంబర్‌పేట ప్రాంతాలకు చెందిన పలు భూముల పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుల నుంచి నకిలీ జీవో కాపీలు, 13 నకిలీ స్టాంపులు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, చెక్‌బుక్కులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గండిపేటలోని సర్వే నంబర్ 18లో ఉన్న సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ఈ కుట్ర పన్నారు. దీని విలువ మార్కెట్ అంచనాల ప్రకారం రూ.1000 నుంచి రూ.1500 కోట్ల వరకు ఉంటుంది. ఇప్పటికే ఈ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుల పిటిషన్‌ను 2025లోనే హైకోర్టు కొట్టివేసినప్పటికీ, ఇంత విలువైన భూమిపై ఒప్పందాలు చేసుకోవడం అనుమానాలకు తావిస్తోందని డీసీపీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసులో బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్‌తో పాటు మరికొందరు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని డీసీపీ శ్రీనివాస్ వివరించారు. నగదు రూపంలో జరిగిన కోట్ల రూపాయల లావాదేవీలపైనా దృష్టి సారించి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూములపై 'నకిలీ' డేగకన్ను..
### కోట్ల రూపాయిల స్కామ్ బట్టబయలు!




విలేకరుల సమావేశం నిందితుల వివరాలను వెల్లడిస్తున్న శేరిలింగంపల్లి డీసీపీలు. శ్రీనివాస్, సాయి మనోహర్, ముత్యాంరెడ్డి.



నిందితుల నుండి స్వాధీనం చేసుకోన్న నకిలీ డాక్యుమెంట్లు.

**డిప్యూటీ కలెక్టర్‌నంటూ నమ్మించి బురిడీ.. నార్సింగి పోలీసుల చేతికి చిక్కిన 'నకిలీ'ల ముఠా సూత్రధారి!**

**సచివాలయం ఉద్యోగిగా నమ్మించి ఉద్యోగాల పేరిట కోట్లు కొల్లగొట్టిన ఘనుడు!**

**ఐదు లాప్‌టాప్‌లు, 12 చెక్కుబుక్కులు, 13 స్టాంపులు, ల్యాండ్ డాక్యుమెంట్లు స్వాధీనం!**

శేరిలింగంపల్లి : మే 31, (నమస్తే ఉదయం)

ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ఉన్న పట్టును, అవగాహనను సమాజ సేవకు వాడుకోవాల్సింది పోయి.. కొందరు కేటుగాళ్లు తమ స్వార్థానికి, విలాసవంతమైన జీవితానికి పెట్టుబడిగా మార్చుకున్నారు. నకిలీ జీవోలు, ఫోర్జరీ సంతకాలు, తప్పుడు ప్రభుత్వ ఉత్తర్వుల సృష్టితో ఏకంగా కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమినే నొక్కేయాలని చూసిన ఒక భారీ నెట్‌వర్క్‌ను సైబరాబాద్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. తనను తాను సచివాలయ డిప్యూటీ కలెక్టర్‌గా, అడ్వకేట్‌గా పరిచయం చేసుకుంటూ వందలాది మంది అమాయకులను, రాజకీయ నాయకులను సైతం ముంచేసిన కిలాడీ నిందితుడు వేలాది రాధాకృష్ణ (ఎ9)తో పాటు అతనికి సహకరించిన డ్రైవర్ గ్యార ప్రవీణ్ కుమార్ (ఎ10)లను నార్సింగి పోలీసులు ఎట్టకేలకు ఇనుప సంకెళ్లతో బంధించారు.

**ప్రభుత్వ అవగాహనతోనే నేరాల బాట!**

పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం నిందితుడు వేలాది రాధాకృష్ణ (53) గతంలో 2006 లనుండి 2009 వరకు సంయుక్త ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని ఐటీ అండ్ సీ విభాగంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేశాడు. అక్కడ పనిచేసే సమయంలోనే ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్లు ఎలా కదులుతాయి? జీవోలు ఎలా జారీ అవుతాయి? ఉన్నతాధికారుల సంతకాలు ఎలా ఉంటాయనే విషయాలపై పూర్తి అవగాహన పెంచుకున్నాడు. ఆ ఉద్యోగం మానేసిన తర్వాత, అదే పరిచయాలతో అమాయక నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకున్నాడు. తాను డిప్యూటీ కలెక్టర్‌నని నమ్మించి, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని ల్యాండ్ రెగ్యులరైజేషన్ ఆర్డర్స్, పట్టాదార్ పాస్‌బుక్స్, సక్సెస్సన్ ప్రొసీడింగ్స్ ఇప్పిస్తానంటూ పెద్ద ఎత్తున వంచనలకు తెరలేపాడు.

**ఉద్యోగాల పేరిట మొదలైన చీటింగ్ హిస్టరీ**

ఈ కేటుగాడిపై తెలుగు రాష్ట్రాల్లో ఉన్న చీటింగ్ కేసుల చిట్టా చూస్తే పోలీసులే విస్తుపోతున్నారు. 2013 నుండి 2014 వరకు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి రూ. 30 లక్షలు వసూలు చేయడంతో కరీంనగర్ రెండవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2014 మొదటి చీటింగ్ కేసు నమోదైందు చేసి అరెస్టు చేశారు. 2016 సచివాలయంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని వెంకటాచారి అనే వ్యక్తిని నమ్మించి రూ. 18 లక్షలు గుంజాడు. 2018 మోయినాబాద్‌కు చెందిన దివాకర్ అనే వ్యక్తికి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అటెండర్ ఉద్యోగం పేరిట రూ. 3 లక్షలు టోకరా వేశాడు. ఇవే కాకుండా రాజేంద్రనగర్, నేరెడ్‌మెట్, గోదావరిఖని, కర్నూలు జిల్లా బెతంచర్ల, కరీంనగర్ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఇతనిపై దాదాపు డజనుకు పైగా ఫోర్జరీ, బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్, చీటింగ్ కేసులు ఉన్నట్లు శేర్లింగంపల్లి డిసిపి శ్రీనివాసరావు తెలిపారు.

**గండిపేట భూమిపై కన్నేసిన నిందితుడు**
**రూ. 12 కోట్ల భారీ స్కామ్!**

ఉద్యోగాల మోసాలతో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడిన రాధాకృష్ణ, మరింత సులభంగా కోట్లు సంపాదించాలనే దురాశతో ల్యాండ్ స్కామ్ వైపు రూట్ మార్చాడు. రాజేంద్రనగర్ పరిధిలోని గండిపేట విలేజ్, సర్వే నంబర్ 18లో ఉన్న విలువైన ప్రభుత్వ పోరంబోకు భూమిపై ఇతని కన్ను పడింది. ఆ భూమిపై హక్కులు కోరుతున్న స్థానిక నివాసితులు నిమ్మల రాజేష్, వేణుగోపాల్, రామస్వామి, గారేల మంగలతో తన డ్రైవర్ ప్రవీణ్ ద్వారా సంబంధాలు పెట్టుకున్నాడు. ఆ భూమి పూర్తిగా ప్రభుత్వానిదే అని తెలిసినప్పటికీ. ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెస్సన్ ఆర్డర్లు తెస్తానని నమ్మబలికాడు. ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజకీయ నాయకుడు బ్రహ్మనాయుడు, అతని సోదరుడు రమేష్‌లకు ఆ భూమిని కట్టబెడతామని నమ్మించి, వారి నుంచి ఏకంగా రూ. 12 కోట్ల రూపాయల మేర ఆర్థిక లావాదేవీలు నడిపినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

**నకిలీ జీవోల సృష్టి.. ఉన్నతాధికారుల సంతకాలు ఫోర్జరీ!**

ప్రభుత్వ అనుమతులు రావడం అసాధ్యమని తేలడంతో రాధాకృష్ణ ఒక లాయర్ సహాయంతో దారుణమైన కుట్రకు తెరలేపాడు. నకిలీ జీవోలు తప్పుడు సీసీఎల్ఏ ప్రొసీడింగ్స్, నకిలీ ఎన్ఓసీలు అధికారిక లేఖలను సృష్టించాడు. ఈ నకిలీ పత్రాలపై సీనియర్ ప్రభుత్వ ఐఏఎస్ అధికారుల సంతకాలను అచ్చు గుద్దినట్లు ఫోర్జరీ చేసి, అవి అసలైన ఉత్తర్వులేనని అందరినీ నమ్మించాడు. ఈ మొత్తం వ్యవహారంలో కొవ్వూరు సునీల్, కరణం రాజేష్, డ్రైవర్ ప్రవీణ్, ప్రభుదాస్ అనే వ్యక్తులు ఇతనికి నగదు బదిలీలు, పత్రాల రవాణాలో కీలక పాత్ర పోషించారు.

**పోలీసుల మెరుపు దాడి.. సీజ్ చేసిన సామాగ్రి**

కేసు నమోదైన తర్వాత నిందితుడు రాధాకృష్ణ పరారీలో ఉండగా, అతని డ్రైవర్ ప్రవీణ్ పోలీసుల కదలికలను ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ తప్పించుకోవడానికి సహాయం చేశాడు. అయితే సైబరాబాద్ పోలీసుల సాంకేతిక పరిజ్ఞానం, పక్కా వ్యూహంతో ఇద్దరినీ నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. ఒరిజినల్ నకిలీ ప్రభుత్వ జీవోలు,5 ల్యాప్‌టాప్‌లు,12 చెక్కు బుక్కులు, 7 బ్యాంక్ పాస్‌బుక్కులు,10 ఏటీఎం కార్డులు,13 నకిలీ అధికారిక స్టాంపులు, వివిధ భూములకు సంబంధించిన 31 నకిలీ పత్రాలు పోలీసులు స్వాధీనం చేసుకొన్నట్లు డీసీపీ తెలిపారు. ఈ భారీ ల్యాండ్ స్కామ్‌లో గతంలో ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఇప్పుడు ప్రధాన సూత్రధారితో సహా ఇద్దరు దొరికారు. ఈ కేసులో ఇంకా పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకోవడానికి, పూర్తి ఆర్థిక లావాదేవీల మూలాలను వెలికితీయడానికి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో, ఇలాంటి అంతర్రాష్ట్ర కేటుగాళ్ల ఆట కట్టించడంలో పోలీసులు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ముత్యం రెడ్డి తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానసిక సమస్యలకు టెలి మానస్ భరోసా





**హెల్ప్ లైన్14416.. 24 గంటలు సేవలు..**

**టెలిమానస్ సూపర్వైజర్,ప్రముఖ సైక్రియాటిస్ట్ జవహర్లాల్ నెహ్రూ**

**రాజేంద్రనగర్,మే31(నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి భరోసా ఇవ్వడానికి టెలి మానస్ పేరిట హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేసినట్లు నేషనల్ హెల్త్ మిషన్ అధికారి ప్రముఖ సైకాలజిస్ట్ పాతనేని వెల్లడించారు.మానసిక సమస్యలపై సలహాలు కావాలనుకున్నవారు,స్వాంతన పొందాలనుకున్నవారు తమ హెల్ప్ లైన్14416 నెంబర్ పై ఎప్పుడైనా సంప్రదించవచ్చని ఆయన సూచించారు.అహం సూత్ర సోషల్ ల్యాబ్,స్పార్క్ కమ్యూనిటీ హెల్త్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పెద్ద తాళ్లకుంట పార్కులో సామాజిక కార్యకర్త జర్నలిస్టు మధు ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.సమాజంలో రోజురోజుకు మానసిక సమస్యలు పెరిగిపోతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద ప్రతి రాష్ట్రంలో టెలి మానస్ హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేసిందని హెల్ప్ లైన్ సూపర్వైజర్ సైకాలజిస్ట్ జవహర్లాల్ నెహ్రూ తెలిపారు. దీనికోసం14416 నెంబర్ తో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేశామని,ఈ హెల్ప్ లైన్ సెంటర్ 24గంటలు పనిచేస్తుందని వివరించారు.వాస్తవానికి సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాల విపరీత వినియోగం వల్ల మానసిక సమస్యలతో పాటు ఇతర సామాజిక సమస్యలు కూడా తలెత్తుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.స్మార్ట్ ఫోన్లను కానీ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ మన అవసరం మేరకే వాడుకోవాలని సూచించారు.విపరీతమైన వాడకం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయో ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక విశ్లేషకులు ప్రొఫెసర్ కనకయ్య, మల్లికార్జున్ రెడ్డి,పెద్ద తాళ్లకుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య,దుర్గా దాస్,అహం సూత్ర సోషల్ ల్యాబ్ వ్యవస్థాపకులు రాచూరి అజిత్, సామాజిక కార్యకర్త జర్నలిస్టు మధు పాల్గొన్నారు.

# అత్త, భర్త వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య

**రాజేంద్రనగర్,మే31(నమస్తే ఉదయం)**



అత్త,భర్త వేధింపులు భరించలేక గృహిణి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాజేంద్రనగర్ మాణిక్యమ్మకాలనీలో నివాసముండే భవానీ(26)2025లో శ్రీకాంత్ తో ప్రేమ వివాహం జరిగింది.తర్వాత ఆమె అత్త కనకమ్మ రోజు తాగి వచ్చి భవానిని తిడుతూ కొడుతూ వేధింపులకు గురి చేసేది.దీనికిగాను శ్రీకాంత్ కూడా ఆమెతో సపోర్ట్ చేసేవాడు.దాంతో ఆమె మానసిక వేదనకు గురైంది.రెండు రోజుల క్రితం భవాని,శ్రీకాంత్ లు ఫ్యామిలీ ఫంక్షన్ ఉ ఒడడంతో వాళ్ల సొంత ఊరు సిద్దిపేటకు వెళ్లారు.అక్కడ కూడా కనకమ్మ,శ్రీకాంత్ లు అందరి ముందు ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టి అందరి ముందు అవమానించారు.కాగా మే30న ఉదయం 8.30గంటలకు భవాని ఆమె తండ్రి ఎల్లయ్యకు ఫోన్ చేసి ఏడుస్తూ ఆమె కుటుంబ సభ్యులు ఆమెను మానసికంగా తీవ్ర వేదనకు గురి చేశారని,తనకు ఇకపై బ్రతకాలని లేదని చెప్పి,వారి ఇల్లు మాణిక్యమ్మకాలనీ రాజేంద్రనగర్ లో ఇంట్లో ఎవరూ లేనీ సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయింది.ఈ విషయంపై మృతురాలి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**రాజేంద్రనగర్,మే31(నమస్తే ఉదయం)**

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ 134వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని అత్తాపూర్ లో బూత్ నెంబర్ 235 లో డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు డాకా కృష్ణవేణి ఇంట్లో పాల్గొని చూశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా ఆఫీస్ సెక్రెటరీ సాబాద విజయ్ కుమార్ విచ్చేసినారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ..మన దేశంలోని అనేక ప్రాంతాలలో మన దేశ ప్రజలు దేశ హితం కోసం సమాజ హితం కోసం ఎన్నో అద్భుతమైన పనులు చేస్తున్నారు.వారి గురించి విన్నప్పుడు మనకు ఒక కొత్త ప్రేరణ లభిస్తుంది.కొద్ది రోజుల క్రితం అథ్లెటిక్స్ లో దేశం సాధించినటువంటి ఒక ఘనతతో ప్రారంభిస్తాను.ఝార్ఖండ్ లోని రాంచి జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ సమాఖ్య పోటీలు జరిగాయి.ఇందులో సుమారు 800మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాలుగు వేరు వేరు క్రీడాంశాలలో నాలుగు జాతీయ రికార్డులు బద్దలయ్యాయి.గురువిందర్ సింగ్,విశాల్ టికే,తేజస్విని శంకర్,దేవ్ మీనా,కుల్దీప్ కుమార్,ఈ మిత్రులు వేర్వేరు విభాగాలలో కొత్త రికార్డులు సృష్టించారు.నేను ముందుగా వీరందరికీ చాలా చాలా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మిత్రులారా ఒక క్రీడా అంశం అది విశ్వనీయంగా బాగా చర్చనీయాంశం అయింది.అదే 100 మీటర్ల పరుగు పందెం.కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పురుషుల వంద మీటర్ల పరుగు పందెం జాతీయ రికార్డు మూడుసార్లు బద్దలైంది.ఈ అద్భుతాన్ని చేసిన ఇద్దరు క్రీడాకారులు గురువిందర్ వీర్ సింగ్ మరియు అనుమేష్ కుజూర్ అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో డాకా రామ్ రెడ్డి,రవికిరణ్,యశస్విని,భాగ్య,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అస్వస్థతతో బాలుడి మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31( నమస్తే ఉదయం)**

అస్వస్థతకు గురై నాలుగు నెలల బాలుడు మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం గట్టు మండలంలోని తుమ్మలచెర్వు గ్రామానికి చెందిన అనిత రమేష్ దంపతుల మొదటి సంతానం అయిన నాలుగు నెలల బాలుడు రెండు రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో ఆదివారం ఉదయం గద్వాల పట్టణంలోని ఓ చిన్న పిల్లల ఆస్పత్రికి బాలుడిని తీసుకొచ్చారు. వైద్యుడు పరీక్షించి వైద్యం అందించారు. అనంతరం తల్లిదండ్రులు బాలుడ్ని ఇంటికి తీసుకెళ్లగా కొద్ది సేపటికి బాలుడు తీవ్ర అస్వస్థతకు గురై వెంటనే మృతి చెందాడు. బాలుడి మృతికి వైద్యులేకారణమంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ గద్వాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. కాగ బాబుకు వైద్యం అందించిన డాక్టర్ ను వివరణ కోరగా పిల్లాడికి వైద్య చేసిన తర్వాత ఎలాంటి ప్రమాదం లేదు, పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు. అయితే డాక్టర్ వద్ద బాబును చూయించుకుని చేపల మార్కెట్ వద్ద ఉన్న వ్యక్తి వద్దకు తీసుకెళ్లి తాయిత కట్టించుకుని తుమ్మలచెర్వు గ్రామానికి వెళ్లినట్లు తెలిసింది. ఇంటికి వెళ్లిన తర్వాత కొద్ది సేపటికి బాలుడు అపాస్మరక స్థితిలోకి వెళ్లి మృతి చెందాడు. బాబు మృతికి అనారోగ్యమా? వేసవి తాపమా? దూపం నుంచే వచ్చే పొగను పీల్చుకుని మృతి చెందాడ అనేది తెలియాల్సి ఉంది.



# మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**బండ్లగూడ,మే31(నమస్తే ఉదయం)**

మన్ కీ బాత్ కార్యక్రమంతో దేశ వ్యాప్తంగా ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దగ్గర అవుతున్నారని బిజెపి జనరల్ సెక్రటరీ నీరుడు పవన్ సాయి అన్నారు.మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిజెపి జనరల్ సెక్రటరీ నీరుడు పవన్ సాయి154వ బూత్ అధ్యక్షులు ఉదయ్ గౌడ్,బిజెపి కార్యకర్త వినయ్ తో కలిసి వీక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా మోదీ దేశాభివృద్ధి,సామాజిక బాధ్యతల పట్ల పంచుకున్న ఆలోచనలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తాయి.దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం మరోసారి బలంగా చాటిచెప్పిందని వ్యాఖ్యానించారు.

# ఉపాధ్యాయుల వేతనాల్లో కోతలు సమంజసం కాదు..

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ డిమాండ్**



**రాజేంద్రనగర్,మే31(నమస్తే ఉదయం)**

ఉపాధ్యాయుల జీతాల్లో కోతలు విధించడం సమంజసం కాదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... హెల్త్ కార్డులకు సంబంధించిన విధివిధానాలు ప్రకటించకుండా,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ప్రీమియం వసూలు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు.అధికారికంగా కార్డులు జారీ చేయకుండా,పథకంపై పూర్తి సమాచారం ఇవ్వకుండానే జీతాల్లో కోత విధించడం ఉపాధ్యాయులను మోసగించడమేనని వారు ఆరోపించారు.అప్పటి వరకు వసూలు చేసిన ప్రీమియం మొత్తాన్ని తిరిగి చెల్లించి,కార్డులు జారీ చేసి,విధివిధానాలు స్పష్టం చేశాకనే తిరిగి కోతలు చేపట్టాలని కోరారు.ఈ హెల్త్ కార్డు పథకం ఇష్టం లేని వారికి దాని నుండి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇద్దరు ఉద్యోగులైన భార్యాభర్తల విషయంలో ఒకరి జీతం నుండే ప్రీమియం వసూలు చేయాలని సూచించారు.యువతీ యువకులకి కూడా ఈ పథకం వర్తించేలా,డిపెండెంట్లకు వయోపరిమితిని 25 నుండి 35 సంవత్సరాలకు పెంచాలని కోరారు.సీనియర్,జూనియర్ అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన ప్రీమియం విధానాన్ని అమలు చేయాలన్నారు.

# బొల్లారంలో మహిళ దారుణ హత్య

**గొంతు కోసి చంపేసిన దుండగులు**

**భార్యాభర్తలపై దాడిలో భార్య హతం, చికిత్స పొందుతున్న భర్త**

**పటాన్ చెరు, మే 30( నమస్తే ఉదయం):**



మృతురాలు మీనా

ఐడిఎ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. బైక్ పై వెళ్తున్న భార్యాభర్తలపై గుర్తు తెలియని వ్యక్తుల దాడికి పాల్పడిన ఘటనలో భార్య మీనా అక్కడిక్కడే మృతి చెందింది. ఆమెను గొంతు కోసి దారుణ హత్యకు పాల్పడ్డారు దుండగులు. బైక్ పై వెళు _న్న సమయంలో జరిగిన దాడిలో భర్త అనిల్ కుమార్ అపాస్మారక స్థితిలోకి వెళ్ళడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బొల్లారం శివారు ప్రాంతంలో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా భయాందోళనలకు గురి చేసింది. ఈ ఉదంతం వెలుగులోకి రావడంతో వివరాలు సేకరించే పనిలో క్లూస్ టీం నిమగ్నమయ్యారు. అపస్మారక స్థితిలో ఉన్న భర్త అనిల్ కుమార్ నోరు విప్పితే కానీ అసలు విషయం బయటపడే అవకాశం లేదు. గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసారా లేక భార్యాభర్తల మధ్య గొడవ జరిగి భర్తే హత్య చేసాడా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. సంఘటనా స్థలాన్ని సైబరాబాద్ డిసిసి, అడిషనల్ డిసిసి, ఎసిపి లు పరిశీలించారు. క్లూస్ టీం నేతృత్వంలో సాంకేతిక వివరాలు సేకరించారు.ఈ హత్యోదంతం పై దర్యాప్తు చేస్తున్నట్లు బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు.,






# మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,మే31(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజక వర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో సాయిబాబానగర్ బిజెపి సీనియర్ నాయకులు సంతుగౌడ్ నివాసంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ 134వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బూత్ నంబర్లు 352,353,354లలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.భారతదేశ క్రీడా ప్రతిభను ప్రశంసిస్తూ,క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రధాని మోదీ ప్రస్తావించారని తెలిపారు.కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ,తర్వాతి తరం క్రీడాకారులకు స్ఫూర్తినిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బి.నర్సింహ,రమేష్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి,రామరావు,శేఖర్,గురుస్వామి కిరణ్,రాజలింగం రమేష్ యాదవ్ విజయ్,చింటూ రెడ్డి,మహిళలు,డివిజన్ నాయకులు బూత్ అధ్యక్షులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్మీలో ఉద్యోగం సాధించిన రైతు బిడ్డ

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31(నమస్తే ఉదయం):**



గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు మొక్కవోని ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. వడ్డేపల్లి మండలం, తనగల గ్రామానికి చెందిన ఎస్ జి హర్ష వర్ధన్ ఇండియన్ ఆర్మీ లో ఉద్యోగం సాధించాడు. చిన్నతనం నుంచి పోలీస్, ఆర్మీలో ఉద్యోగం సాధించి దేశసేవ చేయాలనే బలమైన కోరిక ఉ ఒడేదని, రెండవ ప్రయత్నంలోనే ఆ కోరికను నెరవేరినందుకు చాలా హ్యాపీగా ఉన్నట్లు తెలిపారు. యువకుడు ఇండియన్ అర్మీలో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

# త్యాగాల పునాదులు మావి.. అబద్దాల చరిత్ర మీది..

**నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచారు.: పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఆరు గ్యారెంటీ ల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించారు**

**సిఎస్ఆర్ నిధులు స్థానికంగా ఖర్చు పెట్టకపోతే ప్రజా ఉద్యమం**

**రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో పటాన్చెరులో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేస్తాము**

**రాబోయే బల్దియా ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలు**

**9 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేస్తాము**

**ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం**

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎగిరేది గులాబీ జెండానే**

**కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఫైర్**

**ప్రజా పాలన గాలికి పర్సంటేజిల పాలన చేతికి**

**డిజిటల్ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి**

**ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

**పటాన్చెరులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం..**

**పటాన్ చెరు, మే 31 (నమస్తే ఉదయం):**

ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ అబద్దాల పునాదులపై పాలన కొనసాగిస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి..సంక్షేమంలో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దితే నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇండ్ల కూల్చివేతలు,రైతుల రోదనలు, నిరుద్యోగుల ఆక్రందనలు, హామీల ఎగవేతలతో పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి కేసిఆర్ కు గిఫ్ట్ గా అందిస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు అంశంపై బూత్ లెవెల్ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను



ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ గర్వపడేలా పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు సమన్వయకర్తలుగా పనిచేశారని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం



వచ్చినా కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మూడుసార్లు పటాన్చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రతి ఎన్నికల్లోను గులాబీ జెండా ను రెపరెపలాడించడామని అన్నారు. ప్రతి గెలుపులో కార్యకర్తల కష్టం మరువలేనిదని అన్నారు. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలు ఒకసారి నిర్వహించుకునే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. పార్టీ నిర్దేశించిన లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న బల్దియా ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని సూచించారు. ఇటీవల జరిగిన ఐదు మున్సిపాలిటీలో క్లీన్



స్వీప్ చేసిన విధంగానే 9 డివిజన్లలోనూ బిఆర్ఎస్ అభ్యర్థులే ఘన విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పటాన్చెరు నియోజకవర్గంలోని నిరుపేదలకు కాలరాత్రులు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదోడి గుడిసెల పైకి బుల్డోజర్ ను పంపిస్తూ వారి జీవితాలను ఆగమాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చి నేడు వాటిని అమలు చేయకుండా అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజలు విసిగిపోయారని,ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను అష్ట కష్టాలకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమల ద్వారా అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని లేనిపక్షంలో వేలాది మందితో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులోనూ స్థానికులకు 10 శాతం కోట ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గం అంటేనే బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో పటాన్చెరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అతి త్వరలో మరోసారి డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్వాలలో ముమ్మరంగా డ్రంక్ డ్రైవ్ తనిఖీలు

## 8 వాహనాలు సీజ్.. తాగి డ్రైవ్ చేస్తే ఉపేక్షించ బోమని ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్



**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31 (నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా జరిగాయి. గద్వాల ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జూరాల డ్యాం రోడ్డు పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 8 మంది వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం తాగి రోడ్లపైకి వస్తే ఉపేక్షించబోమని గద్వాల ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. వాహనదారులు మద్యం తాగి విచ్చలవిడిగా డ్రైవింగ్ చేస్తున్నారని, ఫలితంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని మృత్యువు పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని కొందరు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. మద్యం తాగి రోడ్లపైకి వస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు తనిఖీలు ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మద్యం సేవించ కుండా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సీఐ విద్యాసాగర్ మీడియాకు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులందరూ గుర్తింపు కార్డులు పొందండి

## సిపిఐ నాయకులు యాదగిరి నర్రగిరి పిలుపు

**శంషాబాద్,మే31(నమస్తే ఉదయం)**

భవన నిర్మాణ కార్మికుల అందరూ గుర్తింపు కార్డులు పొంది ప్రమాద బీమా అవకాశాలను పొందాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏఐటీయూసీ సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగా లేబర్ బోర్డు ఏర్పడిందని ఆబోర్డులో వేలకోట్ల రూపాయలు సేస్సు రూపంలో జమ అయ్యాయని వారు తెలిపారు.వాటిని కార్మికుల అభివృద్ధికి ఉపయోగించాలని చట్టం చెబుచున్న కార్మికులు ఎవరు వాడుకోవడం లేదని వారు తెలిపారు.ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు అందే విధంగా చూస్తుందని కార్మికులందరూ ఏఐటియుసిని సంప్రదించాలని



వారు కోరారు.లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.రూ.ఐదు రూపాయల భోజనం మంచినీటి వసతి బాత్రూంలో వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించే విధంగా ప్రభుత్వం చూడాలని వారు డిమాండ్ చేశారు.ఈ గుర్తింపు కార్డుల సదస్సు కార్యక్రమంలో మండల కార్యదర్శి గిలకరాజు నరేష్ నాయక్,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# మట్టి రోడ్డు పనులకు శ్రీకారం

**కేటిదొడ్డి నుంచి గట్టుకు వెళ్లే మట్టి రోడ్డు పనులను ప్రారంభించిన గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31(నమస్తే ఉదయం)**

గ్రామీణ ప్రాంతాల రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం కేటిదొడ్డి మండలం నుండి గట్టు మండలానికి వెళ్లే మట్టి రోడ్డు పునరుద్ధరణ, నిర్మాణ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూ... కేటిదొడ్డి, గట్టు మండలాల మధ్య ప్రయాణించే ప్రజలకు, ముఖ్యంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి ఈ రోడ్డు ఎంతో కీలకమైనదని తెలిపారు. గత కొంతకాలంగా ఈ మార్గంలో ప్రయాణం అత్యంత ఇబ్బందికరంగా మారిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయించి, నేడు పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రైతాంగానికి, ప్రయాణికులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాబోయే రోజుల్లో రవాణా సౌకర్యం మరింత మెరుగుపడేలా ఈ రోడ్డు పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, యుద్ధప్రాతిపదికన త్వరగా పూర్తి చేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు సీనియర్ నాయకులు యుగంధర్ గౌడ,బి కొండయ్య, డి వీరేష్ వార్డ్ మెంబర్ జంగిలప్ప మాజీ ఉపసర్పంచ్ గోపాల్, బి కిష్టప్ప, డబుల్ బాయి వీరన్న తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31 ( నమస్తే ఉదయం)**

తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో గద్వాల డిపోలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఎర్రబ్యాడ్జిలు ధరించి తమ డిమాండ్ పరిష్కరించాలని కోరారు. దీని ముఖ్య ఉద్దేశం మొన్న జరిగిన సమ్మెలో భాగంగా ప్రభుత్వము ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయుటకు సమ్మతించింది కానీ మొన్నటికి మొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాదులో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మొదట ఆర్టీసీలో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించి తర్వాత ప్రభుత్వ విలీనం చేస్తామని స్టేట్మెంట్ ఇచ్చారు. దీనికి నిరసనగా తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఎన్నికలు వద్దు ప్రభుత్వ విలీనమే ముద్దు అనే వినాదంతో మొదటగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆ అంశాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అయినా జూన్ 2వ తేదీ నాడు ప్రకటించాలని కోరుతూ నిరసన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పరమేశ్వరయ్య, భాస్కర్, డి వెంకటేష్, రమేష్, షాబాజ్, ప్రభాకర్, కిరణ్, రామ్నాథ్, శాంతిరాజ్, నాగేందర్, ఆంజనేయులు, గని, సూరిబాబు లు పాల్గొన్నారు.



# స్వేరోస్ అడహాక్ గద్వాల టౌన్ నూతన కమిటీ ఎన్నిక

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 31 ( నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణం ఎస్వీఎం కళాశాల లో స్వేరోస్ అడహక్ గద్వాల టౌన్ నూతన కమిటీని రాష్ట్ర కమిటీ సభ్యులు దేవన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రఫీ, ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం,ధ్యేయంగా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరో సంస్థ స్వేరోస్ నెట్వర్క్ అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదాలు పైన పనిచేస్తుందని, స్వేరోస్ నెట్వర్క్ భవిష్యత్తు సంస్కృతిని తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రతి ఒక్కరు పది ఆజ్ఞలను అదేవిధంగా ప్రతి శనివారం ప్రేరణ ప్రోటోకాల్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం టౌన్ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తరుణ్, ఉపాధ్యక్షులుగా యుగేందరు,అదిల్, ప్రధాన కార్యదర్శిగా నవీదు, అధికార ప్రతినిధిగా శ్రీకాంత్, కోశాధికారిగా అజయ్, ఆర్గనైజ్ సెక్రెటరీగా ప్రవీణ్, కమిటీ సభ్యులుగా రెహమత్, శాలిమియా, గణేష్ , హైమద్ ఖాన్, వసంత్ , నరేష్ , సోయల్ , వసంత్, వెంకటేష్ , చరణ్ , ఈశ్వర్ తదితరలను ఎనుకున్నారు.